## హైదరాబాద్‌లో జైలింక్స్ నూతన పరిశోధన కేంద్రం

**హైదరాబాద్, అక్టోబర్ 31:** అమెరికాకు చెందిన టెక్నాలజీ సంస్థ జైలింక్స్..హైదరాబాద్‌లో నూతనంగా పరిశోధన సెంటర్‌ను ప్రారంభించింది. 2006లో కేవలం 60 మంది సిబ్బందితో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌ను ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్టుగా దీనిని తీర్చిదిద్దింది. ప్రస్తుతం ఈ సెంటర్‌లో వెయ్యి మంది సిబ్బంది కూర్చోవడానికి వీలుండగా, వచ్చే మూడేండ్లలో ఈ సంఖ్య 2 వేలకు పెంచుకోనున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. శాన్‌జోస్, కాలిఫోర్నియాల తర్వాత ఏర్పాటు చేసిన అతిపెద్ద సెంటర్ ఇదే కావడం విశేషం. భారత్‌లో నూతన టెక్నాలజీకి ఉన్న డిమాండ్, వినియోగదారులు కోరుకుంటున్న విధంగా అందించే సేవలు, యునివర్సిటీ ప్రొగ్రామ్స్, ఇంజినీరింగ్ అచివ్‌మెంట్ సేవలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపింది. నాలుగు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ పరిశోధన కేంద్రం ద్వారా భావితరాలకు సేవలు అందించడానికి వీలు పడనున్నదని, సిబ్బంది సంఖ్యను రెండింతలు పెంచుకోనున్నట్లు ప్రకటించింది.

# మీ పాలనలోనే రెండేండ్లున్నా

### సీతారామన్‌కు గుర్తుచేసిన రాజన్ • తనపై చేసిన విమర్శలకు కౌంటర్

### ఎన్‌పీఏల ప్రక్షాళన అర్ధాంతరంగా ఆపేశారంటూ ఆరోపణ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 31:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్.. తనపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన విమర్శలకు బదులిచ్చారు. తాను మూడేండ్లు ఆర్బీఐ గవర్నర్‌గా పనిచేశానని, అయితే రెండేండ్లు బీజేపీ ప్రభుత్వ హయాంలోనే ఉన్నానని గుర్తుచేశారు. 2013 సెప్టెంబర్ 5 నుంచి 2016 సెప్టెంబర్ 4 వరకు ఆర్బీఐ గవర్నర్‌గా రాజన్ బాధ్యతలు నిర్వర్తించిన విషయం తెలిసిందే. 2014 మే నెలలో మోదీ సర్కారు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన సంగతీ విదితమే. కాగా, దేశీయ బ్యాంకింగ్ రంగం.. ముఖ్యంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల ఆర్థిక ఇబ్బందులకు కారణం రాజన్, గత యూపీఏ ప్రభుత్వమేనని నిర్మలా సీతారామన్ ఇటీవల తీవ్రంగా విమర్శించినది తెలిసిందే. బ్యాంకింగ్ రంగంపై రాజన్ పర్యవేక్షణ సరిగా లేదని, ఇక అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ హయాంలో ఫోన్లపై కార్పొరేట్లకు బ్యాంకర్లు రుణాలిస్తూపోయారని, దీంతో మొండి బకాయిలు (నిరర్థక ఆస్తులు లేదా ఎన్‌పీఏ) ఇప్పుడు ప్రమాదకర స్థాయికి చేరాయని మండిపడ్డారు. రాజన్-మన్మోహన్ హయాం లో బ్యాంకులు దారుణంగా దెబ్బతిన్నాయన్నారు. ఈ క్రమంలో గురువారం సీఎన్‌బీసీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజన్ మాట్లాడుతూ తానే బ్యాంకుల ఎన్‌పీఏలను ప్రక్షాళన చేసే పనిని మొదలు పెట్టానని, అయితే తన తర్వాత వచ్చినవారి ఆధ్వర్యంలో ఇదేమంత ప్రభావవంతంగా జరుగలేదని తెలిపారు. 'నేను కేవలం 8-9 నెలలే కాంగ్రెస్ హయాంలో ఆర్బీఐ గవర్నర్‌గా పనిచేశాను. 26 నెలలకుపైగా కాలం బీజేపీ పాలనలోనే ఉన్నాను' అన్నారు. అయినప్పటికీ దీనిపై తాను రాజకీయ చర్చకు దిగదల్చుకోలేదని రాజన్ ఈ సందర్భంగా చెప్పారు. తొలి విడుతలో మోదీ సర్కారు దేశ ఆర్థిక వ్యవస్థపై పెద్దగా దృష్టి పెట్టలేదని, దీనికి కారణం అధికార కేంద్రీకరణేనని రాజన్ గతంలో విమర్శించినది విదితమే. ఈ నేపథ్యంలోనే కొలంబియా యూనివర్సిటీలో సీతారామన్.. రాజన్‌పై విమర్శలు గుప్పించారు.

#### వృద్ధిరేటుతోనే ఉద్యోగాలు

దేశ వృద్ధిరేటు పెరిగితేనే ఉద్యోగాలూ పెరుగుతాయని రాజన్ అన్నారు. ప్రతి నెలా 10 లక్షల మంది యువత ఉద్యోగార్థులుగా మారుతున్నారని చెప్పారు. ఇలాంటి సమయంలో ఈ 5 శాతం జీడీపీ ఎందుకూ పనికి రాదని అభిప్రాయపడ్డారు. దేశ ఆర్థిక వ్యవస్థ పనితీరును ప్రతిబింబించే వృద్ధిరేటు ఆకర్షణీయంగా ఉంటేనే అనివిధాలా మంచిదన్నారు. కాబట్టి సంస్కరణల విషయంలో వెనుకడుగు వేయరాదని, సాహసోపేత సంస్కరణలతో ముందుకెళ్లాలని సూచించారు. కేంద్రంలో మోదీ సర్కారుకు స్పష్టమైన మెజారిటీ ఉండటం శుభ పరిణామంగా పేర్కొన్న ఆయన.. అయినప్పటికీ సంస్కరణల విషయంలో వెనుకబడటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.

## కొత్త తరం సంస్కరణలు కావాలి

దేశానికిప్పుడు కొత్త తరం సంస్కరణల అవసరం ఉన్నదని రాజన్ అభిప్రాయపడ్డారు. మందగించిన వృద్ధిరేటును తిరిగి పరుగులు పెట్టించడానికి ఇవి కావాల్సిందేనన్నారు. భారత జీడీపీ 5 శాతం వద్ద ఉందంటే.. అది గణనీయమైన ఆర్థిక మందగమనానికి సంకేతమేనని వ్యాఖ్యానించారు. 2016లో ఓ త్రైమాసికంలో జీడీపీ 9 శాతాన్ని తాకిందని గుర్తుచేశారు. ఇప్పుడది 5 శాతానికి పడిపోవడం ఆందోళనకరమేనన్నారు. కాగా, బ్యాంకులకు మూలధన అవసరాలను బాగానే తీర్చిన కేంద్రం.. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలకూ ఆ అవసరాన్ని తీర్చాల్సి ఉందన్నారు. అప్పుడే అటు దేశ ఆర్థిక వ్యవస్థ కుదుటపడుతుందని, ఇటు మొండి బకాయిల తీవ్రతా తగ్గుతుందని చెప్పారు.

## హైదరాబాద్ విమానాశ్రయంలో బాడీ స్కానర్స్

**శంషాబాద్, అక్టోబర్ 31:** బ్యూరో ఆఫ్ ఏవియేషన్ సెక్యూరిటీ( బీసీఏఎస్) ఆదేశానుసారం హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం డొమెస్టిక్ టర్మినల్‌లో బాడీ స్కానర్స్‌ను ఏర్పాటు చేసినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ నెల 12 నుంచి 3 నెలల పాటు ఈ బాడి స్కానర్స్ ట్రయల్స్ రన్ కొనసాగుతాయని వెల్లడించారు. ట్రయల్స్ విజయవంతం అయితే సంబంధిత నియంత్రణ అనుమతులు లభించాక భద్రతా తనిఖీల నిమిత్తం ఈ టర్మినల్ అంతటా వీటిని ఏర్పాటు చేస్తామని సూచనప్రాయంగా చెప్పారు. ఈ ట్రయల్స్‌లో భాగంగా డిపార్చర్ గేట్ నంబర్- 3 వద్ద ఉన్న ఎక్స్‌ప్రెస్ సెక్యూరిటి చెక్ లేన్ వద్ద ఒక బాడీ స్కానర్‌ను ఏర్పాటు చేశారు. ఇవి పూర్తిస్థాయి క్షేమమని, వీటి నుంచి వెలువడనున్న (ఎస్ఏఎఫ్ఇ) రేడియో వేవ్ సెక్యూరిటి సిస్టమ్ ఆధారంగా పనిచేస్తాయి. ఇమేజ్ ఫ్రీ స్కానింగ్ టెక్నిక్ మీద పని చేసే ఈ స్కానర వల్ల ఎలాంటి హాని , ప్రైవసీ కి ఎలాంటి భయం ఉండదని తెలిపారు. ప్రయాణికులు సమ్మతిస్తేనే స్కానింగ్ చేస్తారు. ఇప్పటి వరకు మాత్రం ప్రయాణికులు సంతృప్తి వ్యక్తపరుస్తున్నారు. అనేక ఐరోపా, అమెరికా దేశాలలోని విమానాశ్రయాలలో ఇప్పటికే భద్రత తనిఖీ నిమిత్తం బాడీ స్కానర్లను ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు.

# అంతా వట్టిదే!

### పసిడి క్షమాభిక్ష పథకమంటూ ఏదీ లేదు

### ఆ ప్రతిపాదనే రాలేదు • స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వ వర్గాలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 31:**

పరిమితికి మించి ఉన్న పసిడి నిల్వల వివరాలను ప్రజలంతా తెలియజేయాల్సిందేనన్న ప్రతిపాదనేదీ లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు గురువారం స్పష్టం చేశాయి. రశీదులు లేకుండా కొన్న లెక్కల్లోకి రాని బంగారాన్ని బయటపెట్టి, దానికి పన్ను చెల్లించి చట్టబద్ధం చేసుకునేలో వ్యక్తులు, సంస్థల కోసం ఓ క్షమాభిక్ష పథకాన్ని మోదీ సర్కారు తేనుందన్న వార్తలు బుధవారం పెద్ద ఎత్తున వచ్చిన విషయం తెలిసిందే. నల్లధనం నిర్మూలనలో భాగంగా గతంలో పెద్ద నోట్లను రద్దు చేసిన కేంద్రం.. ఇప్పుడు బంగారం రూపంలో పేరుకుపోతున్న అక్రమ సంపదను వెలికితీయాలని యోచిస్తున్నదంటూ తెలియవచ్చింది. ఈ క్రమంలో స్పందించిన కేంద్రం.. అంతా వట్టిదేనని కొట్టిపారేసింది. ఇందులో ఎంత మాత్రం నిజం లేదంటూ స్పష్టం చేసింది. ఆదాయం పన్ను (ఐటీ) శాఖ పరిశీలనలో పసిడి క్షమాభిక్ష పథకం వంటివేవీ లేవని వెల్లడించింది. కాగా, బడ్జెట్ కసరత్తు మొదలైన ప్పుడు ఇలాంటి పుకార్లు రావడం సహజమేనని సదరు వర్గాలు చెప్పుకొచ్చాయి. ఇదిలా వుంటే పెద్ద నోట్ల రద్దు అనంతరం 2017లో ప్రకటించిన క్షమాభిక్ష పథకం.. ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ యోజన (పీఎంజీకేవై లేదా ఐడీఎస్-2) పరిమిత స్థాయిలోనే విజయం సాధించడంతో ఆ లక్ష్యాన్ని అధిగమించేందుకు ఈ పసిడి క్షమాభిక్ష పథకంతో కేంద్రం వస్తున్నదన్న వార్తలూ వినవచ్చాయి.

#### కేంద్రం వెనుకకు తగ్గిందా?

నల్లధనం నిర్మూలన పేరుతో చేసిన పెద్ద నోట్ల రద్దు అబాసుపాలైన నేపథ్యంలో బంగారం జోలికి వెళ్తే ఇంకెలాంటి పరిణామాలు ఎదురవుతాయోనని.. కేంద్రం ఈ విషయంలో వెనుకకు తగ్గిందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2016 నవంబర్ 8వ తేదీ రాత్రి రూ.1,000, 500 నోట్లు ఇక చెల్లబోవని స్వయంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంచలన ప్రకటన చేసిన సంగతి విదితమే. చలామణిలో ఉన్న మొత్తం కరెన్సీలో 80 శాతానికిపైగా రాత్రికిరాత్రే రద్దవడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. రద్దైన నోట్ల స్థానంలో కొత్తగా రూ.500, 2,000 నోట్లను పరిచయం చేయగా, పాత వాటిని బ్యాంకులు, పోస్టాఫీసుల్లో డిపాజిట్ చేసి అంతే విలువైన కొత్త నోట్లను తీసుకోవచ్చని మోదీ సూచించారు. ఈ క్రమంలో 99.3 శాతం పాత నోట్లు తిరిగి బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చేశాయి. రద్దు నాటికి రూ.15.41 లక్షల కోట్ల విలువైన పెద్ద నోట్లు చలామణిలో ఉన్నాయి. ఇందులో రూ.15.31 లక్షల కోట్ల విలువైనవి తిరిగి వచ్చినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ప్రకటించింది. ఫలితంగా దేశ చరిత్రలోనే అతి పెద్ద సంస్కరణ.. విఫల యత్నంగా మిగిలిన ట్లైంది. ఈ నేపథ్యంలో బంగారం అవతారమెత్తిన నల్లధనంపైనా దాడికి దిగబోతున్నారన్న సమాచారం.. దేశవ్యాప్తంగా ప్రకంపనల్నే సృష్టించింది. పెద్ద నోట్ల రద్దు జరిగి మూడేండ్లు కావస్తుండటంతో దీన్ని అంతా నిజమనే భావించారు. అయితే దేశం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న వేళ.. ఇలాంటి నిర్ణయం మంచిది కాదనే ప్రభుత్వం వెనుకకు తగ్గిందని తెలుస్తున్నది. ముఖ్యంగా మహిళల నుంచి ఎలాంటి స్పందన ఎదురవుతుందోనన్న భయాలు ఏర్పడ్డాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దేశంలోని గృహస్తుల వద్ద 25 వేల నుంచి 30 వేల టన్నుల బంగారం ఉంటుందని అంచనా. ఆర్బీఐ వద్ద రూ.1,91,215 కోట్ల విలువైన బంగారం ఉన్నది. ఏటా 900 టన్నులకు పైగా బంగారం దేశంలోకి దిగుమతి అవుతున్నది. రూ.2.50 లక్షల కోట్లు వెచ్చిస్తున్నారు.

# మస్తు పైసలున్నయ్

### ఉద్దీపన ప్యాకేజీ అక్కర్లేదు • టెల్కోల వద్ద డబ్బుకు ఢోకా లేదు • బకాయిలను తీర్చే శక్తి ఉన్నది

### పాత టెలికం ఆపరేటర్లనుద్దేశించి రిలయన్స్ జియో • టెలికం మంత్రికి లేఖ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 31:**

దేశీయ టెలికం రంగం సంక్షోభంలో లేదని, ఉద్దీపనలేవీ అక్కర్లేదని రిలయన్స్ జియో అన్నది. ఈ మేరకు గురువారం టెలికం మంత్రి రవిశంకర్ ప్రసాద్‌కు జియో లేఖ రాసింది. టెలికం సంస్థల వద్ద డబ్బుకు కొరతే లేదన్న జియో.. సుప్రీం కోర్టు ఇటీవలి ఆదేశాల ప్రకారం కేంద్రానికి బకాయిలు తీర్చే శక్తి వాటికి ఉందని వ్యాఖ్యానించింది. ఇదే క్రమంలో భారతీయ సెల్యులార్ ఆపరేటర్ల సంఘం (సీవోఏఐ) తీరు పైనా ఆగ్రహం వ్యక్తం చేసింది. వార్షిక సర్దుబాటు స్థూల ఆదాయానికి (ఏజీఆర్) సంబంధించి టెలికం శాఖ రూపొందించిన నిర్వచనాన్ని సమర్థించిన అత్యున్నత న్యాయస్థానం.. భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ తదితర టెలికం సంస్థలు.. లైసెన్స్ ఫీజులు, స్పెక్ట్రం వినియోగ చార్జీల బకాయిలను వడ్డీతోసహా చెల్లించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. మూడు నెలల్లోగా ఇచ్చే యాలన్నది. దీంతో ఎయిర్‌టెల్‌పై దాదాపు రూ.42 వేల కోట్లు, వొడాఫోన్-ఐడియాపై సుమారు రూ.40 వేల కోట్ల భారం పడగా, జియో సైతం రూ.14 కోట్లు ఇవ్వాల్సి వస్తున్నది. అయితే దీనిపై అందోళన వ్యక్తం చేసిన సీవోఏఐ.. టెలికం రంగం ఇబ్బందుల్లో ఉన్నదని, దీనిపై పునరాలోచించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. నష్టాల్లో ఉన్న టెలికం సంస్థలకు దన్నుగా ఉద్దీపనాలను అందించాలని కోరింది. ఈ నేపథ్యంలో సుప్రీం తీర్పు ప్రకారం మూడు నెలల్లో బకాయిలను చెల్లించే శక్తి టెలికం సంస్థలకు ఉందని జియో.. తాజా లేఖలో మంత్రికి తెలిపింది.

#### సీవోఏఐ తీరుపై ఆగ్రహం

ఎయిర్‌టెల్, వొడాఫోన్-ఐడియాలనుద్దేశిస్తూ ఏవో రెండు సంస్థలు నష్టాల్లో ఉన్నంత మాత్రాన మొత్తం భారతీయ టెలికం రంగమే ఇబ్బందుల్లో ఉన్నట్లు కాదని, బెయిలౌట్ ప్యాకేజీ అవసరం లేదని ఈ లేఖ ద్వారా ప్రభుత్వానికి జియో సూచించింది. ఇక సీవోఏఐపై జియో విమర్శల వర్షం కురిపించింది. సంఘం చెబుతున్నట్లుగా దేశీయ టెలికం రంగంలో ఎటువంటి అందోళనకర పరిస్థితులు లేవని చెప్పింది. ఎయిర్‌టెల్, వొడాఫోన్ వంటి పాత టెలికం ఆపరేటర్లకు మద్దతిస్తూ సీవోఏఐ బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్నదని తీవ్ర ఆరోపణలు చేసింది. ప్రభుత్వం నుంచి అన్యాయంగా ప్రయోజనం పొందాలన్న ఎత్తుగడతో సీవోఏఐ ముందుకెళ్తున్నదని, ఆ రెండు సంస్థలకు తొత్తుగా వ్యవహరిస్తున్నదని మండిపడింది. మొత్తానికి టెలికం రంగంలో కోల్డ్ వార్.. ఈ జియో లేఖతో ముదిరినట్లైంది. ఇంటర్‌కనెక్ట్ యూసేజ్ చార్జీ (ఐయూసీ)ల విషయంలోనూ టెలికం రెగ్యులేటర్ ట్రాయ్‌తో జియో పోరాటం చేస్తున్నది. ఈ విధానంలో జియో చెల్లింపుదారుగా ఉంటే, ఎయిర్‌టెల్, వొడాఫోన్-ఐడియాలు ఆదాయం పొందుతున్నాయి. దీంతో సదరు సంస్థలకు ట్రాయ్ సైతం మద్దతునిస్తోందని జియో ఆక్షేపిస్తున్నది.


తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ

లేఖ నం. 3688/2019/F2, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: ---.10.2019

మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ డివిజన్, చెన్నూర్ రేంజ్ పరిధిలోని చెన్నూర్ హరిత వనం (చెన్నూర్ రిజర్వు ఫారెస్ట్) చుట్టు కంపార్ట్‌మెంట్ నం. 314 పరిధిలో ఇనుపకంచ దాదాపుగా 4000 మీటర్లు, వేయుటకై (ECV- రూ. 1,40,36,389=00) నమోదిత కాంట్రాక్టర్లు/పని అనుభవము గల సంస్థల నుండి వీడి వీడిగా సీల్డ్ టెండర్లు కోరబడుతున్నవి. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభం తేది: 04.11.2019న 10.00 నుండి 19.11.2019న మ. 1.00 గం॥ల వరకు. సాంకేతిక బిడ్ తెరుచు తేది: 19.11.2019న సా.4.00 గం॥ల వరకు. వాణిజ్య బిడ్ తెరుచు తేది: 21.11.2019న మ. 3.00 గం॥లకు. తదుపరి వివరములకై www.eprocurement.gov.in దర్శించగలరు. (ఫోన్ నం. 9866114421)

సం/- అటవీ మండలాధికారి చెన్నూర్

DIPR RO. No. 1507-DP/CL/Advt/1/2019-20, Dt: 31/10/2019



తెలంగాణ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ప్రాంతీయ అధికారి కార్యాలయం, RR ప్రాంతీయ కార్యాలయం, ఆదిలాబాద్

NIT No: 72 to 76/RO/2019-20, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 22-10-2019

పనుల సంఖ్య (5), పని పేరు : నిర్మల్ జిల్లాలో కుబీర్ మండలం యొక్క రంగశ్వాన ZP రోడ్ నుండి శివిని తాండ II వరకు ఫార్మేషన్ మరియు గ్రావెలింగ్ (Chata) (3వ పిలుపు). KB అసిఫాబాద్ జిల్లాలో సిర్పూర్(T) మండలంలో L022-PWD రోడ్ నుండి ధర్మాపల్లి వరకు రోడ్డు వేయుట (3వ పిలుపు), బేలా మండలం యొక్క బేలా GP వద్ద గ్రంథాలయ భవనం యొక్క నిర్మాణం. ఆదిలాబాద్ జిల్లా మావల మండలం, మావల GP యొక్క రాజీవ్‌నగర్ కాలనీ వద్ద CC రోడ్ నిర్మాణం. ఆదిలాబాద్ జిల్లాలో మావల మండలం యొక్క మావల వద్ద BC భవన్ యొక్క నిర్మాణం. ECV మొత్తం: 670.3 లక్షలు, తేది : 29-10-2019 నుండి 05-11-2019 మధ్య ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నందు టెండరు డాక్యుమెంట్లు లభిస్తాయి మరియు వై తేదీల మధ్య ప్రమరణ తేదీ నుండి 07 రోజుల కొరకు లభిస్తాయి. తదుపరి వివరాలు www.tender.telangana.gov.inపై ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నుండి పొందవచ్చు.

DIPR RO No. 1510-DP/CL/Advt/1/2019-20, Dt: 31/10/2019 సం/- ప్రాంతీయ అధికారి(PR), ప్రాంతీయ కార్యాలయం, ఆదిలాబాద్



THE TELANGANA STATE DAIRY DEVELOPMENT CO-OPERATIVE FEDERATION LIMITED
Milk Products Factory, Hyderabad – 500 017.
E-mail ID: gmmpfhyd.tsddcf@gmail.com

E-Procurement

Tender Notice No. 528/GM/MPF/HYD/2019 Date:25.10.2019

Technical cum Commercial Tenders are invited from the experienced and reputed manufacturers / suppliers / contractors for "Supply, Installation, Testing & Commissioning of 180TR Evaporative Condensing Unit in Refrigeration Section at MPF, Hyderabad" in Telangana State through e-procurement platform @ www.tender.telangana.gov.in. Start of downloading of bids will commence from 01.11.2019

Sd/- Managing Director



తెలంగాణ ప్రభుత్వం
మహిళా, శిశు, వికలాంగులు మరియు వయోవృద్ధుల శాఖ

నోటిఫికేషన్

జువైనైల్ జస్టిస్ యాక్ట్, 2015లోని సెక్షన్ 27 మరియు సెక్షన్ 4లో పేర్కొన్న చట్టబద్ధ నిబంధనలను పాటిస్తూ, మహిళా, శిశు, వికలాంగులు మరియు వయోవృద్ధుల శాఖ దిగువ పోజిషన్స్ కొరకు అర్హత గల వ్యక్తుల నుండి దరఖాస్తులు కోరుతోంది:

(1) తెలంగాణ రాష్ట్రంలోని ప్రతీ జిల్లా కొరకు వైల్డ్ వెల్ఫేర్ కమిటీ కొరకు చైర్మన్ మరియు (4) సభ్యులు ( ఈ 4 సభ్యులలో ఒకరు మహిళ ఉండాలి).

(2) తెలంగాణలో గతంలోని 10 జిల్లాల కొరకు జువైనైల్ జస్టిస్ బోర్డుల కొరకు 2 సోషల్ వర్కర్లు కొరకు ( వీరిలో ఒకరు మహిళ ఉండాలి).

గమనిక: ప్రకటించిన పై సదరు పోజిషన్స్ కొరకు అవసరమైన యోగ్యతలు, అర్హత ప్రమాణాలు మరియు నిర్దిష్ట దరఖాస్తు గురించి సమాచారం కొరకు వెబ్‌సైట్: http://wcdsc.tg.nic.in దర్శించండి. నిర్దిష్ట దరఖాస్తు ఫారాన్ని http://wcdsc.tg.nic.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని, సంతకంచేసి పూర్తిచేసిన దరఖాస్తును ఆతను/ఆమె దరఖాస్తు చేయాలనుకుంటున్న సంబంధిత జిల్లా యొక్క జిల్లా సంక్షేమ అధికారికి దాఖలు చేయాలి. అన్ని దరఖాస్తులను 18 నవంబర్, 2019 సా. 5.00 గం॥లోగా దాఖలు చేయాలి. అసంపూర్తిగా ఉన్న లేదా ఆలస్యంగావచ్చే దరఖాస్తులు అంగీకరించబడవు. షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థులకు మాత్రమే సమాచారం ఇవ్వబడుతుంది.

సం/- మెంబర్ సెక్రటరీ/ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంట్

DIPR RO. No. 1508-DP/CL/Advt/1/2019-20, Dt: 31/10/2019



tanla తాన్లా సొల్యూషన్స్ లిమిటెడ్
CIN: L72200TG1995PLC021262
నమోదిత కార్యాలయం: తాన్లా టెక్నాలజీ సెంటర్, సైబర్ సిటీ రోడ్, మాదాపూర్, హైదరాబాద్-500081
టెలిఫోన్: 040 - 4009 9999, ఈ-మెయిల్: investorhelp@tanla.com

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశ ప్రకటన

SEBI (లిస్టింగ్ అబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రెక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015, రెగ్యులేషన్ 47తో చదువబడే రెగ్యులేషన్ 29కి అనుగుణంగా 30 సెప్టెంబరు, 2019తో ముగిసిన త్రైమాసిక & అర్ధసంవత్సరపు కంపెనీ అడిట్ చేయబడని ఫలితాలను ఇతర విషయాలతో, పరిశీలించుటకు, ఆమోదించుటకు మరియు రికార్డులో నమోదు చేయుటకు నమోదిత కార్యాలయం వద్ద 2019, నవంబరు నెల 9వ తేది శనివారము సాతు కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశము నిర్వహించుటకు షెడ్యూలు చేయబడినదని ఇందు మూలంగా ప్రకటన చేయడమైనది.

సదరు సమాచారము కంపెనీ వెబ్‌సైట్ www.tanla.com మరియు BSE లిమిటెడ్ వెబ్‌సైట్ www.bseindia.com మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ www.nseindia.com వెబ్ సైట్ల వద్ద కూడా లభిస్తుంది. తాన్లా సొల్యూషన్స్ లిమిటెడ్ తరపున
ప్రదేశం: హైదరాబాద్ సం/- వేణుమురళి ఛాత
తేది: అక్టోబరు 31, 2019 VP- లీగల్ & సెక్రటేరియల్



సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్
కోర్ట్ కాంపౌండ్, ఎస్‌పి రోడ్డు, సికింద్రాబాద్-500 003.

బహిరంగ ప్రకటన

కంటోన్మెంట్స్ చట్టం, 2006లోని సెక్షన్ 99 క్రింద అవసరమైన విధంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ యొక్క సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా 2019-20 కాలానికి ''ఆస్తి పన్ను'' బిల్లులు తయారు చేయబడినవి మరియు ePOS మెషీన్ల ద్వారా కంటోన్మెంట్ వార్డులన్నింటిలో బిల్ పంపిణీదార్లచే బిల్లులు పంపిణీ చేయబడతాయి. ఆస్తి పన్ను బిల్లులు బిల్ స్వీకరణ తేదీ నుండి 30 (ముప్పయ్) రోజుల్లోగా చెల్లించాల్సిందిగా సాధారణ ప్రజలు గమనించాల్సిందిగా కోరడమైనది. సమయానికి సమాచారం, మెసేజ్‌లు ఏర్పాటు చేయుటకు ఇంటివద్దనే బిల్ పంపిణీదార్లతో మీ మొబైల్ నెంబర్లు అప్‌డేట్ చేయించుకోవాల్సిందిగా కూడా సాధారణ ప్రజలను కోరడమైనది.

కంటోన్మెంట్స్ చట్టం, 2006లోని సెక్షన్ 100 ప్రకారం బిల్లులు జారీచేసిన తేదీకి 30 రోజుల తర్వాత డిమాండ్ చేస్తూ నోటీస్ జారీ చేయబడుతుందని మరియు జరిమానా/నోటీస్ ఫీ విధించబడుతుందని కూడా సాధారణ ప్రజలు గమనించాల్సిందిగా కోరడమైనది.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ నివాసులందరూ సమయానికి క్రమబద్ధంగా పన్నులు ఇంటివద్దనే అధీకృత బిల్ పంపిణీదార్లు/కలెక్టర్లకు లేదా ఏవైనా సులభ పద్ధతులు-నగదు/చెక్ లేదా డెబిట్/క్రెడిట్ కార్డుల ద్వారా కంటోన్మెంట్ బోర్డ్ కార్యాలయం వద్ద లేదా www.scb.gov.in వద్ద నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించాలని కోరడమైనది.

సం/-
డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్
తేది: 31-10-2019


## జెర్సీ ఈడీ బాల్‌రాజ్ గౌడ్ మృతి

**విద్యానగర్ :** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, జెర్సీ పాల కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాల్‌రాజ్ గౌడ్ గురువారం కన్ను మూశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గుండెపోటుతో మరణించినట్లు బంధువులు తెలిపారు. పాల వ్యాపారంలో బాల్ రాజ్ గౌడ్ రెండు దశాబ్దాలుగా కొనసాగుతున్నారు. 'మై విలేజ్ మోడల్ విలేజ్' అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి సామాజిక కార్యక్రమాలూ చేపట్టారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యను అభ్యసించిన ఆయన కళాశాల అభివృద్ధి కోసం ఇటీవలే రూ.50 లక్షలు విరాళాన్నీ అందించారు. శుక్రవారం ఆయన అంత్యక్రియలు కామారెడ్డిలో జరుగనున్నాయి.

బాల్‌రాజ్ గౌడ్ (ఫైల్)

బహుళ సాంకేతిక రంగ సంస్థ సైయెంట్‌కు ఈ ఏడాదికిగాను సప్లయిర్ ప్రొడక్టివిటీ ఇన్నోవేషన్ అవార్డు, ప్రొడక్టివిటీ సేవింగ్స్/కాస్ట్ అవాయిడెన్స్ అవార్డులు లభించాయి


తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూ సేకరణ) విభాగము
జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి కార్యాలయం
ఫారం-VII
(పాథమిక డిక్లరేషన్)

(భూ సేకరణ పునరుపాది, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19 (1) మరియు రూల్ 25 సబ్ రూల్ (1)ను అనుసరించి

కలెక్టర్ ఫైల్ నం. జి2/3047/18 తేది: 29-09-2019
ప్రత్యేక ఉప కలెక్టర్ & రెవెన్యూ డివిజినల్ అధికారి, సిద్దిపేట ఫైల్ నెం. బి/260/2018 తేది: 20-09-2019
గెజిట్ నెం. 645/19 తేది: 29-09-2019

తెలంగాణ ప్రభుత్వము/జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి ఆదేశానుసారం ఈ దిగువ జాబితాలో పేర్కొనబడిన సిద్దిపేట జిల్